RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 గురువారం 26 సెప్టెంబర్ 2024

Digital Edition

## త్వరలోనే 35 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**మన సాక్షి గొంతుక డెస్క్**



త్వరలోనే మరో 35 వేల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం హైదరాబాద్ బీఎఫ్ఎస్ఐ స్కిల్ ట్రైనింగ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యార్థులు, నిరుద్యోగులకు తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగ సమస్యను గుర్తించామని, అన్ని శాఖల్లో ఖాళీల భర్తీ ప్రక్రియ చేపట్టామని తెలిపారు. నిరుద్యోగ తీవ్రతను గుర్తించి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. వెబ్ సైట్లో 30 లక్షల మంది నిరుద్యోగులు పేర్లు నమోదు చేసుకున్నారని, కానీ రాష్ట్రంలో 50 నుండి 60 లక్షల మంది నిరుద్యోగులు ఉన్నారని వెల్లడించారు. ఉద్యోగాల భర్తీని బాధ్యతగా తీసుకుని ఆచరణలో పెడుతున్నామని పేర్కొన్నారు.గత ప్రభుత్వ తీరు వల్ల రాష్ట్రంలో పదేళ్ల తర్వాత నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేసినంత మాత్రనా నిరుద్యోగ సమస్య తీరదన్నారు. అందుకే ప్రైవేట్ సెక్టార్ల కూడా యువతకు ఉపాధి కల్పించడంపై దృష్టిపెట్టామని చెప్పారు. ప్రస్తుతం పరిశ్రమలు, నిరుద్యోగులకు మధ్య గ్యాప్ ఉందని, ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పిస్తామని వివరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న స్కిల్ యూనివర్శిటీ ద్వారా యువతకు ఉపాధి కల్పిస్తామని తెలిపారు.గంజాయి, డ్రగ్స్ తీసుకోవడమే కాకుండా వాటినిఅమ్ముతూ పెడ్లర్గా మారుతున్నారని సీఎంరేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి,డ్రగ్స్ తెలంగాణకు ప్రమాదకరంగామారాయన్నారు. మాదక ద్రవ్యాలపై పోరాటంలోయువత ముందండాలని పిలుపునిచ్చారు.అసాంఘిక చర్యలకు యువత పాల్పడకుండాచర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగాఉపాధి అవకాశాలుమెరుగుపరుస్తున్నామన్నారు.

## కృష్ణయ్యకు కాంగ్రెస్, బీజేపీ లు ఆఫర్లు ...

**మన సాక్షి గొంతుక డెస్క్**



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ మాజీ సభ్యుడు ఆర్.కృష్ణయ్యతో కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై ఇద్దరు నేతలు చర్చించినట్లు సమాచారం. వైసీపీ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగిన ఆర్.కృష్ణయ్య మంగళవారం తన పదవికి రాజీనామా చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో కృష్ణయ్యతో మల్లు రవి సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది.రాజ్యసభ మాజీ సభ్యుడు ఆర్.కృష్ణయ్య కాంగ్రెస్లోకి చేరే అవకాశం ఉందని ఊహాగానాలువెలువడుతున్నాయి. కుల గణన ఉద్యమాన్ని బలోపేతం చేయడానికే ఎంపీ పదవికి రాజీనామా చేయాలనే నిర్ణయం తీసుకున్నట్లు ఆర్.కృష్ణయ్య ప్రకటించిన సంగతి తెలిసిందే. బీసీ ఉద్యమం గ్రామ స్థాయికి చేరిందన్నారు. బీసీలకు రాజకీయ రిజర్వేషన్ల పెంపును సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.ఇదిలా ఉంటే కృష్ణయ్య బిజెపిలో చేరితే జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ గా నియమించే అవకాశం ఉన్నట్లు సమాచారం.ఆయనకి ఈ బాధ్యత లు అప్పగిస్తే తెలంగాణలో బీసీ ఓట్ బ్యాంక్ పూర్తిగా బిజెపి వైపు టర్న్ అవుతుందని బిజెపి పెద్దలు లెక్కలు వేస్తున్నారట త్వరలోనే దీనికి సంబంధించిన ప్రకటన కూడా చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## యూట్యూబర్ హర్షసాయిపై కేసు నమోదు

**మన సాక్షి గొంతుక డెస్క్**



ప్రముఖ యూట్యూబర్ హర్షసాయిపై కేసు నమోదైంది. ప్రేమ పేరుతో మోసం చేశాడంటూ... ఓ యువతి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు రంగారెడ్డి జిల్లా నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. బాధితురాలు న్యాయవాదితో కలిసి నార్సింగి పీఎస్కు వచ్చి ఫిర్యాదు చేసింది. ఇప్పటికే హర్ష సాయి బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేస్తున్నాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇప్పుడు అతడిపై యువతి ఫిర్యాదు చేయడంతో మరోసారి వార్తల్లోకి ఎక్కాడు.అయితే, తాజాగా హర్శసాయి మెగా అనే సినిమాతో వెండితెరపైకి అడుగు పెడుతున్నాడు. హర్శసాయి స్వయం దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాకు బాలచంద్ర సహనిర్మాత. కాగా, బాధితురాలికి సొంత ప్రొడక్షన్ హౌస్ ఉంది. హర్ష సాయితో కలిసి మెగా సినిమా నిర్మించింది బాధితురాలు. ఇప్పుడ ఆమే అతడిపై ఫిర్యాదు చేసింది.

## వైఎస్సార్సీపీ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో పూజలు

**మన సాక్షి గొంతుక డెస్క్**



తిరుమల పవిత్రతకు చంద్రబాబు భంగంకలిగించారని.. ఆయన చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు ఈ నెల 28న రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో పూజలు నిర్వహించాలని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి పిలుపునిచ్చారు. “రాజకీయ దుర్భిద్ధితోనే చంద్రబాబు అబద్ధాలు ఆడుతున్నారని.. కల్తీ జరగకుండానే జరిగిందని చెబుతున్నారంటూ ఎక్స్ (ట్విటర్) వేదికగా వైఎస్ జగన్ నిలదీశారు. వైఎస్సార్సీపీ నేతలంతా పూజల్లో పాల్గొనాలని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు.తిరుమల పవిత్రతను, స్వామివారి ప్రసాదం విశిష్టతను, వెంకటేశ్వరస్వామి వైభవాన్ని, టీటీడీ పేరు ప్రఖ్యాతులను, వేంకటేశ్వరస్వామి ప్రసాదమైన లడ్డూ పవిత్రతను, రాజకీయ దుర్బుద్ధితో, కావాలని అబద్ధాలాడి, జంతువుల కొవ్వుతో కల్తీ జరగనిది జరిగినట్టుగా, ఆ కల్తీ ప్రసాదాన్ని భక్తులు తిన్నట్టుగా, అసత్య ప్రచారంతో ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు తిరుమలను, తిరుమల లడ్డూను, వేంకటేశ్వరస్వామి విశిష్టతను అపవిత్రం చేసినందుకు, చంద్రబాబు చేసిన ఈ పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో సెప్టెంబరు 28, శనివారం రోజున పూజల్లో పాల్గొనాలని వైఎస్సార్సీపీ పిలుపునిస్తోంది” అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## దసరా పండుగ లోపు రాష్ట్రంలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు

**మన సాక్షి గొంతుక డెస్క్**



దసరా పండుగ నాటికి రాష్ట్రంలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఆదేశించారు. అన్ని స్థాయిల్లో కమిటీల ఏర్పాటుకు ఒకట్రెండు రోజుల్లో విధివిధానాలు రూపొందించాలని సూచించారు. అర్హులు అందరికీ ఇందిరమ్మ ఇళ్లు దక్కాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి గారు, ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి గారు, ఇతర ఉన్నతాధికారులతో సీఎం గారు సమీక్షించారు.ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద ఇతర రాష్ట్రాలకు లక్షల సంఖ్యలో ఇళ్లు మంజూరు అవుతుంటే, తెలంగాణకు ఎందుకు ఆ స్థాయిలో కేటాయింపులు జరగడం లేదని అధికారులను ప్రశ్నించారు. కేంద్రం మంజూరు చేసే గృహాల్లో ఈసారి రాష్ట్రానికి గరిష్ట సంఖ్యలో సాధించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఇళ్ల విషయంలో కేంద్రానికి ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని, డేటాను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు.

రాజీవ్ స్వగృహాలో నిర్మించి ఏళ్ల తరబడి వృథాగా ఉన్న బ్లాక్‌లు, ఇళ్లు వేలం వేయాలని ముఖ్యమంత్రి గారు అధికారులకు సూచించారు.డబుల్ బెడ్రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తయినా వాటిని ఎందుకు అప్పగించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులకు ఆ ఇళ్లను అప్పగించాలన్నారు. హైదరాబాద్ నగరంలో నిర్మించి నిరుపయోగంగా ఉన్న బ్లాక్‌లకు మౌలిక వసతులు కల్పించి, అర్హులైన లబ్ధిదారులకు అప్పగించాలని చెప్పారు.

## విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ జరగనివ్వం

**మన సాక్షి గొంతుక డెస్క్**



విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై అసలు చర్చేలేదని.. వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరణ జరగనివ్వబోమని స్పష్టం చేశారు. విశాఖ నోవాటెల్ లో సీఐఐ ఇన్ ఫ్రాస్ట్రక్టర్ సదస్సు అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ఐదేళ్ల తర్వాత ఏపీలో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు అనేకమంది పారిశ్రామికవేత్తలు, అందుకు కావాల్సిన ఫైనాన్షియర్స్, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా సమ్మిట్ ఏర్పాటుచేసుకోవడం జరిగింది. భవిష్యత్ లో విశాఖకు ఏం చేయాలి, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ఎలా ముందుకు తీసుకెళ్లాలి, భోగాపురం ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో పాటు భోగాపురానికి రోడ్డు, మెట్రో కనెక్టివిటీపై చర్చించడం జరిగిందన్నారు.అభివృద్ధి వికేంద్రీకరణ భాగంలో ఒక్కో జిల్లాకు ఒక్కో ఫోకస్ ఏరియా గతంలోనే టీడీపీ ప్రభుత్వం రూపొందించిందన్నారు. గతంలోనే అనేక పెట్టుబడులు వచ్చాయన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో స్పీడ్ బ్రేకర్ లా అవి ఆగిపోయాయి. వాటిని ముందుకు తీసుకెళ్లేందుకు ఏం చేయాలనే అంశాలపై కూడా చర్చించడం జరిగిందన్నారు.

# మాల కళ్యాణ వేదిక భవన

## "అభివృద్ధి పనులకు శంకుస్థాపన"

-ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

-వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు



**వరంగల్, సెప్టెంబర్ 25 (మన సాక్షి గొంతుక):**

హనుమకొండ న్యూ శాయంపేట లోని నందనార్ మాల కళ్యాణ పరిచయ వేదిక భవన అభివృద్ధి పనులకు స్థానిక వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిలుగా పాల్గొని శంకుస్థాపన చేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం తొలుత ఈ భవన స్థలానికి మరియు నిర్మాణానికి కృషి చేసి మరణించిన అంకేశ్వరపు వెంకటమల్లు ఆత్మ శాంతి కోసం 2నిముషాలు అందరూ మౌనం పాటించి నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడుతూ.. మాల మహానాడు జాతి ఐక్యతకు జాతి ముద్దుబిడ్డలలందరూ.. కృషి చేయాలని ఎమ్మెల్యే కోరారు.రాష్ట్రంలో మాల సమాజం అన్ని కులాలతో పోటీపడే విధంగా కృషి చేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం హయాంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు వెళుందని అన్నారు. నా ఎమ్మెల్యే సిడిఎఫ్ నిధుల నుండి 20 లక్షల రూపాయలు మరియు భవన అభివృద్ధి పనులకు నా సొంత నిధులతో ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ భవనాన్ని సుమారు 3 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి చేస్తే సుదూర ప్రాంతాల నుంచి వచ్చే మాల జాతి బిడ్డలకు వసతి మరియు వివిధ కార్యక్రమాలు చేపట్టేందుకు చాలా దోహదపడుతుందన్నారు.గత కొద్ది ఏళ్లుగా ఈ భవన నిర్మాణానికి మరియు తదితర అంశాలకు కృషి చేసిన ప్రతీ ఒక్క మాల జాతి బిడ్డకు నా యొక్క కృతజ్ఞతలు అని ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ సందర్భంగా మాల పెద్దలు, నిర్వాహక కమిటీ సభ్యులు ఎమ్మెల్యే లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మామిండ్ల రాజు, మాల కులస్తుల పెద్దలు ఎర్రగట్టు స్వామి, రిటైర్డ్ ఆచార్య బన్న ఐలయ్య, రిటైర్డ్ డీఎస్పీ దామెర నరసయ్య, మాలమహనాడు జాతీయ ఉపాధ్యక్షుడు మన్నె బాబురావు, నరసయ్య, తో పాటు మాల కులస్తుల సంఘ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఏబి బర్ధన్ శత జయంతి

-ఏబి బర్ధన్ ఆశయాల కోసం నేటి యువత కృషి చేయాలి

-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్



**వరంగల్, సెప్టెంబర్ 25 (మన సాక్షి గొంతుక):**

ఏబి బర్ధన్ శత జయంతిని శివనగర్ లోని తమ్మెర భవన్ లో ఘనంగా నిర్వహించిన సీ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పనాస ప్రసాద్ ఏబి బర్ధన్ ఫోటోకు పూలమాల వేసి మాట్లాడుతూ.. ప్రముఖ కమ్యూనిస్ట్ నేత ఏబి బర్ధన్ విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ లో చేసి అనేక ఉద్యమాలు నిర్వహించి కమ్యూనిస్ట్ పార్టీ లో చేరి కార్మిక వర్గ పక్షపాతిగా అలుపెరుగని పోరాటాలు చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. ప్రముఖ కమ్యూనిస్ట్ నాయకులైన చంద్ర రాజేశ్వర్ రావు, ఇంద్రజిత్ గుప్తా లాంటి మహనీయులతో కలిసి పని చేసి ఏఐటీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల కోసం పలు ఉద్యమాలు చేశారు. అనంతరం సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కేంద్రంలో యునైటెడ్ ఫ్రంట్, యుపిఏ ప్రభుత్వాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించినాడని తెలిపారు. ఏంఎ ఆర్థిక శాస్త్రం లో పట్టభద్రుడైన బర్ధన్ దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి అనేక సూచనలు చేయడంతో పాటుగా, మతోన్మాధానికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు నిర్వహించాడని ధనిక పేద తేడా లేని సమసమాజం కోసం తన చివరి శ్వాస వరకు పోరాడి 20సార్లకు పైగా అరెస్ట్ అయి 4ఏళ్ళ జైలు జీవితం గడిపిన నిరాడంబరుడు అని మహారాష్ట్ర కార్మికులు తలా ఇంత పోగుచేసి 20లక్షల రూపాయలు ఇస్తే వాటిని వెంటనే కార్మికుల స్కూల్ కు ఇచ్చిన మహోన్నత వ్యక్తి ఏబి బర్ధన్ శత జయంతి సందర్భంగా ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయాలని అన్ని వర్గాల ప్రజలకు పనాస ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు గుండె బద్రి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ల్యాదెల్ల శరత్, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ యాకుబ్, నాయకులు నామోజు వెంకటాద్రి కలకొట్ల రాజు, నాగవెల్లి శంకర్, సిలువేరు రాజేష్, ఇనుగాల శ్వేత, ఇసంపెల్లి వీరస్వామీ, సిలువేరు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మూరి పై తప్పుడు ఆరోపణలు ఖండిస్తున్నాం...

చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతావెంకన్న

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని, ఆరోపణలు చేస్తే ఎంతటి వారైనా చట్టానికి అతిథులు కాదని చేర్యాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్ల నాగుల శ్వేతావెంకన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా నాయకుడు, అపర భగీరధుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తన రాజకీయ చరిత్రలో ఇంతవరకు ఎవరికీ కూడా చిన్నపాటి హాని చేయలేదని, వారిపై కావాలని దుష్ప్రచారం సృష్టించి, పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారికి పార్టీ క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తన సొంత డబ్బులతో కాలువలు ఎస్ట్ మేషన్ ఏపించి, డ్యాములు తెప్పించి బీడు భూములకు నీరు అందించిన ఘనత కొమ్మూరి ప్రతాపరెడ్డి దే అన్నారు. ఇప్పటికి వారితో కలిసి పని చేసిన జిల్లా మండల నాయకులని అడిగిన వారి నిజాయితీ గురించి చెప్తారని అన్నారు .అలాంటి వ్యక్తిపై తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మబోరని అన్నారు. ఇకమీద ఇంకా ఎవరైనా కాంగ్రెస్ పార్టీకి మండలంలో, జిల్లాలో వ్యతిరేకంగా పనిచేస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# కొమ్మురి పై అసత్య ఆరోపణ తగదు ...

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జంగిటి విద్యానాద్ ...

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని, ఆరోపణలు చేస్తే ఎంతటి వారైనా చట్టానికి అతిథులు కాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జంగిటి విద్యానాద్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా నాయకుడు, అపర భగీరధుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తన రాజకీయ చరిత్రలో ఇంతవరకు ఎవరికీ కూడా చిన్నపాటి హాని చేయలేదని, వారిపై కావాలని దుష్ప్రచారం సృష్టించి, పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారికి పార్టీ క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తన సొంత డబ్బులతో కాలువలు ఎస్ట్ మేషన్ ఏపించి, డ్యాములు తెప్పించి బీడు భూములకు నీరు అందించిన ఘనత కొమ్మూరి ప్రతాపరెడ్డి దే అన్నారు. ఇప్పటికి వారితో కలిసి పని చేసిన జిల్లా మండల నాయకులని అడిగిన వారి నిజాయితీ గురించి చెప్తారని అన్నారు .అలాంటి వ్యక్తిపై తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మబోరని అన్నారు. ఇకమీద ఇంకా ఎవరైనా కాంగ్రెస్ పార్టీకి మండలంలో , జిల్లాలో వ్యతిరేకంగా పనిచేస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల వెంకట్ గౌడ్, నీల రమేష్ , జ్యోతి భాస్కర్, నరేష్, మహేందర్,కర్రె నరేష్ లు పాల్గొన్నారు...

# ప్రజా నాయకుడి పై తప్పుడు ఆరోపణ లు

పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై చర్యలు తప్పవు

బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి

మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం



తప్పుడు ఆరోపణలు చేస్తే ఎంతటి వారైనా చట్టానికి అతిథులు కాదని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా నాయకుడు, అపర భగీరధుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తన రాజకీయ చరిత్రలో ఇంతవరకు ఎవరికీ కూడా చిన్నపాటి హాని చేయలేదని, వారిపై కావాలని దుష్ప్రచారం సృష్టించి, పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారికి పార్టీ క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తన సొంత డబ్బులతో కాలువలు ఎస్ట్ మేషన్ ఏపించి, డ్యాములు తెప్పించి బీడు భూములకు నీరు అందించిన ఘనత కొమ్మూరి ప్రతాపరెడ్డి ది అన్నారు ఇప్పటికి వారితో కలిసి పని చేసిన జిల్లా మండల నాయకులని అడిగిన వారి నిజాయితీ గురించి చెప్తారని అన్నారు .అలాంటి వ్యక్తిపై తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మరు అని అన్నారు. ఇకమీద ఇంకా ఎవరైనా కాంగ్రెస్ పార్టీకి మండలంలో ,జిల్లాలో వ్యతిరేకంగా పనిచేస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా మాసాపేట రవీందర్ రెడ్డి ,జంగిటి విద్యనాథ్ ,అల్వాల ఎల్లయ్య, జ్యోతి భాస్కర్, అక్కిరెడ్డి శ్రీధర్ ,ఎద్దు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మహమ్మదాబాద్ మండల ఎంఈఓ గా రాజునాయక్

**మన సాక్షి గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ సెప్టెంబర్ 25**



మహమ్మదాబాద్ మండల నూతన ఎంఈఓ గా రాజు నాయక్ బుధవారంబాధ్యతలు స్వీకరించారు.గతంలో పని చేసిన వెంకటయ్య మేడ్చల్ జిల్లా శేరిలింగంపల్లి కి బదిలీపై వెళ్ళరు.కొత్తగా బాధ్యతలు స్వీకరించిన రాజునాయక్ ను పి ఆర్ టి యు టి ఎస్ మహమ్మదాబాద్ సంగం ఆధ్వర్యంలో బుధవారం శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో పి ఆర్ టి యు టి ఎస్ మండల అధ్యక్షులు బీజం భీంరెడ్డి,ప్రధాన కార్యదర్శి పుట్టి శ్రీనివాసులు,జిల్లా అస్సోసియేట్ అధ్యక్షులు గీత, విజయకుమార్ గౌడు ,మండల కార్యవర్గ సభ్యులు నర్సిములు,రమేష్,వనజలత,మంజుల,కాంప్లెక్స్ ఎచ్ ఎం వెంకటేశ్వర్లు,ఎం ఎన్ ఒ సురేందర్ రెడ్డి, సంఘ ఉపా ధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎం ఈ ఓ రాజు నాయక్ మాట్లాడుతూ పాఠ శాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడే ల, ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం లో భాగంగా విద్యార్థుల్లో సమార్థ్యలను పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.

# పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారిపై చర్యలు తప్పవు .

కాంగ్రెస్ నాయకులు ఇజ్జగిరి రాములు

మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.



జనగామ కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పై అసత్యపు ఆరోపణలు మానుకోవాలని, ఆరోపణలు చేస్తే ఎంతటి వారైనా చట్టానికి అతిథులు కాదని జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇజ్జగిరి రాములు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా నాయకుడు, అపర భగీరధుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తన రాజకీయ చరిత్రలో ఇంతవరకు ఎవరికీ కూడా చిన్నపాటి హాని చేయలేదని, వారిపై కావాలని దుష్ప్రచారం సృష్టించి, పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న వారికి పార్టీ క్రమశిక్షణ చర్యలు తప్పవని అన్నారు. అప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తన సొంత డబ్బులతో కాలువలు ఎస్ట్ మేషన్ ఏపించి, డ్యాములు తెప్పించి బీడు భూములకు నీరు అందించిన ఘనత కొమ్మూరి ప్రతాపరెడ్డి దే అన్నారు. ఇప్పటికి వారితో కలిసి పని చేసిన జిల్లా మండల నాయకులని అడిగిన వారి నిజాయితీ గురించి చెప్తారని అన్నారు .అలాంటి వ్యక్తిపై తప్పుడు ఆరోపణలు చేస్తే ప్రజలు నమ్మబోరని అన్నారు. ఇకమీద ఇంకా ఎవరైనా కాంగ్రెస్ పార్టీకి మండలంలో , జిల్లాలో వ్యతిరేకంగా పనిచేస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# నూతన ఇంచార్జి జనార్ధన్ రెడ్డిని

## గిరిజన ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు




**మన సాక్షి గొంతుక న్యూస్ గండీడ్ సెప్టెంబర్ 25**

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం గండీడ్ మండల శాఖ అధ్వర్యంలో గండీడ్ మండల ఎం ఈ ఓ గా బాధ్యతలు స్వీకరించిన జనార్ధన్ రెడ్డి నీ ఘనంగా సన్మానం చెయడం జరిగినది, ఈ కార్యక్రమంలో, మహబూబ్ నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి హీరాలాల్ రాథోడ్, మండల బాధ్యులు లక్ష్మన్ నాయక్, రవి నాయక్,రాము నాయక్, ధర్మా నాయక్, శ్రీ శైలం, ,గేమ్య నాయక్,సికీందర్ నాయక్, సినిమా తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# స్వభావ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత

**మన సాక్షి గొంతుక, సెప్టెంబర్ 25. (చెన్నూర్)**



మందమర్రి పట్టణ యాపిల్ ప్రాంతంలోస్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమాలలో భాగంగా బుధవారం నాడు యాపల్ ఎస్బిఐ బ్యాంక్ ప్రక్కన గల ఓపెన్ జిమ్ మరియు చిల్డ్రన్స్ ప్లే గ్రౌండ్ ప్రాంతం నందు మాస్ క్లీన్ డ్రైవ్ చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర్లు మరియు ఎస్బిఐ యాపల్ బ్రాంచ్ ఫీల్డ్ ఆఫీసర్ వెంకటరమణ. పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ రెవెన్యూ ఆఫీసర్ కృష్ణ ప్రసాద్, మున్సిపల్ ఇంజనీర్ సుమతి, సానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, జూనియర్ అసిస్టెంట్లు ప్రదీప్ కుమార్, పున్నం చందర్, వసంత్, హెల్త్ అసిస్టెంట్ సమీర్, పబ్లిక్ హెల్త్ వర్కర్ రాజశేఖర్, సిస్టం మేనేజర్ శిరీష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ గోపికృష్ణ , డాటా ప్రాసెసింగ్ ఆఫీసర్ శ్యాంబాబు, ఎం ఐ ఎస్ ఆపరేటర్ కుమార్, సిస్టం అసిస్టెంట్ ప్రభాకర్, ఇన్చార్జి టిఎంసి రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

# గండీడ్ మండల నూతన ఇంచార్జి విద్యాధికారి గా రుద్రారం జనార్ధన్

**మన సాక్షి గొంతుక న్యూస్ గండీడ్ సెప్టెంబర్ 25**



గండీడ్ మండల నూతన ఇంచార్జ్ ఎంఈఓ గా జనార్ధన్ బాధ్యతలు చేపట్టారు ఆయన నియామకం పట్ల హర్షం వ్యక్తం చేసిన పి.ఆర్.టి. యు అధ్యక్షుడు ఎ.శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సి.కృష్ణయ్య, యు.టి.ఎఫ్ అధ్యక్షుడు గంట శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి గోవిందు, యు.టి.ఎఫ్ నాయకులు పగిడ్యాల్ బోరు కృష్ణయ్య గండీడ్ మండల ఇంచార్జి విద్యాధికారి గా నియమితులైన గండీడ్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రుద్రారం జనార్ధన్ ను బుధవారం కాంప్లెక్స్ మీటింగ్ వచ్చిన మండల స్థాయి ఉపాధ్యాయులు అందరు సన్మానం చేసి హార్థిక శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది.కార్యక్రమంలో పి.ఆర్.టి యు,మండల అధ్యక్షుడు ఎ. శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సి. కృష్ణయ్య,యు. టి.ఎఫ్ మండల అధ్యక్షుడు గంట శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గోవిందు, సల్కర్ పేట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు విజయ లక్ష్మి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదు:

మన సాక్షి గొంతుక న్యూస్ గుర్రంపోడు



కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ ఉపేక్షించేది లేదని గుర్రంపోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తగుళ్ళ సర్వయ్య యాదవ్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..పార్టీకి నష్టం కలిగించే విధంగా ప్రవర్తించిన మాజీ సింగిల్ విండో చైర్మన్ కొప్పోలు గ్రామానికి చెందిన ఆవుల వెంకన్న యాదవ్ ను మోసంగి గ్రామానికి చెందిన నిరసన మెట్ల బాలయ్య ను నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి ఆదేశానుసారం పార్టీ నుండి సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు.ఇకముందు ఎవరైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినట్లయితే ఈ విధంగానే చర్యలు ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల వెంకటేశ్వర్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సూదిని జగదీశ్వర్ రెడ్డి,ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేడి వెంకన్న, కన్నెబోయిన సత్తయ్య యాదవ్, ఉపాధ్యక్షులు వెలుగు యాదయ్య ముదిరాజ్,మేడి వెంకన్న, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పొదుపు కుటుంబానికి వెలుగు.

**మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**




బచ్చన్నపేట మహిళలు అన్ని రంగాలలో రాణించాలంటే ముఖ్యంగా వారు వారి యొక్క ఆరోగ్యం పై శ్రద్ధ వహించి బాగున్నప్పుడే అన్ని సాధించగలరని కొత్త కవిత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం బచ్చన్నపేటలో జరిగిన ధరణి మహిళా మ్యాక్స్ 23వ ప్రాథమిక మహాసభలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమానికి రామగళ్ల రూత సభా దృష్ట వహించగా కవిత మాట్లాడుతూ ఇంటికి దీపం ఇల్లాలు అని అంటారు ఆ దీపం శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే కుటుంబమంతా బాగుంటుందని కానీ ఇంటి పని వంట పని బయటపని కూలి పని వృత్తి పని ఉద్యోగాల పని చేస్తూ క్షణం తీరిక లేకుండా పనిచేస్తున్న మహిళలు వారి యొక్క ఆరోగ్యం పై శ్రద్ధ వహించడం లేదని అందుకే నేడు అనేక రకాల జబ్బులతో బాధలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు



కుటుంబం కోసం కరిగి కరిగిపోతూ నేడు ప్రతి ఇంటా మహిళలు అనేక సమస్యలతో సతమతమైపోతున్నారు వారు వారి యొక్క శరీరం గురించి గానీ ఆరోగ్యం గురించి గానీ వారు పట్టించుకోరు కుటుంబ సభ్యులు పట్టించుకోరు. అందుకే మహిళలు ముందుగా తమ ఆరోగ్యంపై సంపూర్ణ అవగాహన కలిగి దృఢంగా ఉన్నప్పుడే అన్ని సాధించగలుగుతారని అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుందని తెలిపారు. 23 సంవత్సరాలుగా ఒక మహిళా సంఘం అంచలంచలుగా ఎదిగి 60 గ్రామాలకు విస్తరించి 12,000 మంది మహిళలతో చాలా కట్టుదిట్టంగా క్రమశిక్షణతో పని చేస్తూ వేలాది కుటుంబాలలో ఇవాళ ఆర్థిక స్వావలంబన సాధించేందుకు సహకరిస్తున్న సంస్థ ధరణి. ఇలాంటి సంస్థ సభ్యుల సంక్షేమం కోసం ఆరోగ్యం కోసం అనేక రకాల కార్యక్రమాలని అమలు చేస్తూ అన్ని సంఘాలకు ఆదర్శంగా నిలుస్తుండడం గొప్ప విషయం అని తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య కార్యనిర్వహణాధికారి పన్నీరు సత్యం, ఉపాధ్యక్షురాలు రంగురాణి కార్యదర్శి బైరి రజిత కోశాధికారి చంద చిత్కల డైరెక్టర్లు, దాచేపల్లి కవిత, ఆరేళ్ల ఊర్మిల, కూరెళ్ళ రేణుక, మహంకాళి రమాదేవి, మేకల రమాదేవి, కాపర్తి కృష్ణవేణి, తాళ్లపల్లి సుభద్ర, గుండ్రెడ్డి సుమతి, మేనేజర్ బాలమణి తదితరులు పాల్గొన్నారు.